విశాఖపట్నంలో వాడుక భాషా సదస్సు జరిగాక అప్పాపురం మేథావుల్లో కూడా వాడుక భాష మీద అభిమానం పెరిగిపోయి ఒక భావవిప్లవం మొదలైంది.



# వాడుక భాషా ఉద్యమం

— జ్యేష్ఠ

అప్పాపురం వైజాగ్‌కి పదహారు కిలోమీటర్ల దూరంలో వున్న కోస్తా పట్టణం. నేను, చెంద్రరావు పనిచేస్తున్న అమెరికన్ కంపెనీ (రొయ్యల వేట-ఎగుమతి విభాగం) అక్కడే వుంది. తక్షణ రచయితల సంఘం (తరసం) జన్మస్థానం కూడా అదే. తరసం రచయితలు సహజంగానే గ్రాంధిక భాషకి వ్యతిరేకులు. ఎందుకంటే వాళ్ళు రచయితలు ఏ పుస్తకమూ చదవ కూడదనీ, నోటికి ఎలా వస్తే అలా రాయాలనీ నమ్మినవాళ్ళు కనుక.

తియ్యనీటికి చేపలెక్కినట్లు నేనూ చెంద్రరావూ అప్పాపురం నివాసులం అయిన మర్నాడే తరసంలో చేరాం. తరసం మీటింగులు వినోదంతో బాటు [పెక్కు] విజ్ఞానాన్ని కూడా ఇచ్చేవి; అక్కడ బూతులు మాట్లాడం సభా మర్యాద కనుక. అప్పెల్ల సావాసంతో వారు వీరవుతార్ట! ఆ ప్రకారమే మొదట్లో మేం కొంచెం-ఫాల్స్ వాల్యూస్ కారణంగా- నోటి కొచ్చినట్లు మాట్లాడంలో తడబడినా, తరువాత తక్షణ భాషలో ఘనాపాఠీలమయిపోయాం.

కాని ఇంతలో ఓ చిన్న తిరకాసొచ్చింది.

తరసంలోకెల్ల కుర్రవాడూ, ప్రముఖ గోడరాతల రచయితా నరహరి ఒకనాటి సమావేశంలో శ్రీశ్రీ తన మహాప్రస్థానం గీతాల్ని గ్రాంధిక భాషలో రాశాడనే ఘోర వార్త ప్రకటించాడు. వెంటనే శ్రీశ్రీ భక్తులు- అంటే అందరూ-నిర్ఘాంతపోయి. రెండు నిమిషాలు మౌనంగా ఉండిపోయి- తరువాత తేరుకుని 'నరహరీ, ద్రోహి తరసం సభ్యులు పుస్తకాలు అస్సలు చదవరాదనే ప్రాథమిక నిబంధనని అతిక్రమించావు నువ్వు. కాక పోతే మహాప్రస్థానం లోది ఏ భాషో నీకెలా తెలిసింది?' అని అతన్ని నిలదీశారు. (వాళ్ళ మాటల్ని నేనిక్కడ యథాతథంగా




ఇవ్వలేదు. వాటికి నేను చేసిన తెలుగు అనువాదాన్నే ఇచ్చాను. వాళ్ళ వీరవాడుక భాషని ఏ ప్రెస్సూ ప్రింటు చేయదు.

నరహరి కంగలేదు. 'ప్రదీప్తకీలా ప్రవాళమాలా / ప్రపంచ వేలా ప్రసార ములలో / మిహిరవాజితతి మథిత ధను ర్ధ్వని/ ........' అని కోట్ చేశాడు శ్రీశ్రీని ఇది గ్రాంథికభాషా వాడుకభాషా?

'చదవడమే తప్పనుకుంటే అదిబాలక కంఠతా కూడా పట్టాడోయ్ గుంటడు! మెంటలాస్పిటల్ కేసులా వుంది ధోరణి' ఒకరు చమత్కరించారు.

'మనం ఇప్పుడు చర్చిస్తున్న విషయం మహాప్రస్థానం;అంతేకానిపోతనకవిత్వం కాదు.మా ప్రశ్నకిజవాబివ్వకుండా తప్పించుకుని పోతన పద్యం చదువుతావేమిటి నరహరీ? అర్‌ద్యుపిక్. పోతన భారతం చదవాలనే పాడుబుద్ధి ఎలా కలిగింది నీకు' బాధగా అడిగాడు కిష్టమూర్తి.

'నరహరి ఇందాక చదివింది పోతన పద్యం కాదు శ్రీశ్రీ గీతమే. పోతన శ్రీశ్రీ అంతటి గొప్పకవే కాని. ఆయన భారతం రాయలేదు. శ్రీశ్రీని ఏమన్నా అన్నారా .... చంపేస్తాను. పోతన తర్వాత అంటే అయిదు వందల ఏళ్ళ తర్వాత- మళ్ళీ తెలుగువాళ్ళ మహాకవి శ్రీశ్రీయే. శ్రీశ్రీ భాష వాడుక భాషే; మహాకవుల వాడుక భాషన్న మాట. దాన్ని గ్రాంథికం అంటారేం నరహరిగారు, మీకు బుద్ధుందా..?' అని కీచుమంటూ వేదిక వైపు నడిచింది ఓ అమ్మాయి. చిలకాకు పచ్చరంగుచీర, ఎర్రజాకెట్టు, ముక్కుచివర పుట్టుమచ్చ. కోపంతో ఎర్రబారిన మొహం, అదురుతున్న పెదవులు; స్త్రీరూపం దాల్చిన గొల్లభామలావుందా పిల్ల. పేరు వసుంధర.

'ఎవరీ అమ్మాయి? ఈ సభలోకి ఎలా వచ్చింది?' వణకుతున్న కంఠంతో అడిగాడు అధ్యక్షులు ఎర్రయ్యగారు. కుర్చీలోంచి లేచి నిలబడ్డారు.

'నేనే.... నేనే తీసుకొచ్చాను. వీకే రామ్మూర్తిగారి కూతురు. ఎమ్మే తెలుగు ప్రైవేట్‌గా ప్యాసై గ్రాంథిక భాషమీద కోపాన్ని వాడుక భాషమీద అభిమానాన్ని పెంచుకొంది. తరసంలో చేరతానంటోంది' అన్నాడు చెంద్రావు భయం భయంగా.

'వీల్లేదు. పుస్తకాలు చదివినవాళ్ళు- అవి శ్రీశ్రీ పుస్తకాలయినా సరే తరసం సభ్యత్వానికి అనర్హులు-'

'థ్యేంక్యూ థ్యేంక్యూ! మీ తరసం సంగతి తెలీక చేరదామని వచ్చాను. ఇప్పుడు తెలిసిందిగా మీరు నాకు లక్ష రూపాయలిచ్చి కాళ్ళమీద పడి వలవలా ఏడుస్తూ తరసంలో చేరమన్నా నేను చేరను.' గబగబా అనేసి-ఆయాసం వచ్చిందేమో పాపం-ఎదురుగా ఖాళీగా కనపడిన అధ్యక్షుల వారి కుర్చీలో కూర్చుండిపోయింది వసుంధర.

అది గమనించిన అధ్యక్షుల వారు మరింత కోపంతో చెంద్రావుని ఉరిమి చూస్తూ- 'ఇలాంటి అభివృద్ధి విరోధకురాలైన అమ్మాయిని ఇక్కడకు తెచ్చి తరసాన్ని అవమానించినందుకు శిక్షగా చెంద్రావుని సస్పెండ్ చేయడమైనది' అన్నారు.

చెంద్రావు షాక్‌తో పాలిపోయాడు. కోలుకున్నాక ఏడుపు గొంతుతో 'జ్యేష్ఠ పైపైన వాడుక భాషని సమర్థిస్తూ రహస్యంగా రోజూ మహాప్రస్థానం చదువుతాడు. ప్రతి రచనలోనూ ఎలాగో అలా శ్రీశ్రీని క్వోట్ చేస్తాడు. వాడికి శ్రీశ్రీ పిచ్చి' అన్నాడు.

'అయితే జ్యేష్ఠనీ సస్పెండ్ చేస్తున్నాం! ఆర్నెల్లు. వీళ్ళిద్దరూ ఇప్పుడు చేసిన పాడుపనికి పశ్చాత్తాపపడి, ప్రాయశ్చిత్తంగా వాడుకభాషా ఉద్యమానికి ఏదైనా గణనీయమైన సేవచేస్తేతప్ప ఆర్నెల్ల తర్వాతకూడా వీళ్ళని తరసంలోకి తిరిగి రానియ్యం' అన్నారు ఎర్రయ్య.

మేం వీధిలోకి వచ్చేశాక 'ఇంకా నయం, మనల్ని మంచూరియాలోనో, కంపూచియాలోనో లేబర్ క్యాంప్‌కి వెళ్లమన్లేదు. ఏ అధికారమూ లేకుండానే బోడి తరసం అధ్యక్ష హోదాతోనే ఇంత నియంతభోజ పెడుతున్నాడు. నిజంగా పవర్లోకి వస్తే రచయిత లందర్నీ చంపించేస్తాడు ఈయన. అపర జూలియస్ హిట్లరోవిచ్ స్టాలిన్! ఇలాంటి శల్యసారథ్యం వల్లనే విప్లవం వెనక్కిపోతోంది. దేశంలో. హాచ్చి!' అని పిల్లిని మిమిక్రీ చేస్తూ తుమ్మింది వసుంధర.

'జలుబుచేసిందాండీ? జలుబుకి కారణం ఓవర్ వర్కట. మా ఆవిడ చెప్పింది' అన్నాడు చెంద్రావు. అది నిజమే.వాణ్ణి పెళ్లాడిన మూడురోజుల తర్వాతనించి హై. సుం. నాం. [హైమవతీ సుందర నాంచారమ్మ]కి నిత్యజలుబు. తలనొప్పి పట్టుకున్నాయి. ఇప్పుడు ఆమె జలుబులో తుమ్ముల్లో తన కవలపిల్లలిద్దర్తోనూ పోటీ పడుతూంటుంది.

'అదేం కాదు: ఎమోషనల్ అప్‌సెట్. మీ తరసం వాళ్లని అయిదు నిమిషాలు చూసేసరికి జీవితం మీద విరక్తి పుట్టి జలుబు చేసింది హాచ్చ్' అని గట్టిగా

తుమ్మింది మళ్ళీ.

నేను ఉషారుగా 'ఇందాక హాచ్ అన్నారు. ఇప్పుడు ప్రూచ్ అంటున్నారు. మీకు మాట నిలకడలేదు' అన్నాను. ఆమెను ఉడికించాలని.

ఆమె కళ్లు చిట్లించి చిరాగ్గా చూస్తూ 'వాడుక భాషావాదిట హా ఊరికే గొప్ప చెప్పుకోడానికే. తుమ్ముల్లోకూడా రకరకాల యాసలున్నాయని తెలీదా' హోహో' అంది రోషంగా.

చెంద్రరావు నన్ను మోచేత్తో పొడిచి 'ఆమెను రెచ్చకొట్టకు. ఇప్పుడు జరిగిన అవమానంతో అలావుంది కాని, మన కామ్రేడే. వాడుక భాషంటే ప్రాణంపెడుతుంది.' అన్నాడు చెవిలో. రామ్మూర్తి మేష్టారి కూతురు, అందునా తెలుగెమ్మే కనుక గ్రాంథికవాది అయివుంటుందని నేను సస్పెక్ట్ చేసినమాట నిజమే. మనస్సులోనే లెంపలేసుకున్నాను.

వసుంధరవారి పొడుగునా లక్షతుమ్ముల వ్రతంలో మునిగి ఉంటాన, చెంద్రరావు చెయ్యి కసిగాగిల్లి 'నాతో ఈమె గురించి ముందే చెప్పాల్సింది. చెప్పకుండా మీటింగ్‌కి తీసుకురావడం టాక్టికల్ బ్లండర్....' అన్నాను.

'వాడుక భాషంటే తనకి ప్రాణమని చెప్పిందిరా. ప్రాంతీయ భాషల్లో ఒక భాషగా గోదరాతల్ని పరిగణించాలని రిక్వెస్ట్ చేస్తూ సినారెకి ఉత్తరం రాసిందిట. రామ్మూర్తి మేష్టారికి ముక్కు పొడుం అలవాటై మూడు దశాబ్దాలు నిండిన సందర్భంగా దిబ్బడ ముక్కుయాసతో 'పాషాడబ్- దబదీతవ్' [గ్రాంధిక భాషలోకి అనువదిస్తే పాషాణం- నవనీతం] అనే నవలకూడా మొదలెట్టిందిట.'

'అప్పుడే బుప్పై దాలుగు పేజీలు రాసేశాడు' సగర్వంగా చెప్పింది వసుంధర.

'నువ్వురాస్తావు తల్లీ, ఎన్నైనా రాస్తావు తరసంలోంచి మమ్మల్ని గెంటేయడం కూడ నీ చలవేనని గమనించావా?' ఘోషించాడు చెంద్రరావు.

'తెలుసు అద్దుకు దేమ గర్విస్తుద్దాము.' సగర్వంగా రెండు జడలూ ఎగరేసి 'వాళ్లకి బుద్ధిలేదు. బీకూ శేదా? బాదాన్నగారితో బాట్లాడితి బీకు బుద్ధొస్తుదీ. బాయిల్దికిరదీ'



వాళ్ల యింటి సందు రాగానే లేడిలా పరుగెత్తింది.

'ఊం, వెళ్దాంపద. రామ్మూర్తిగారు రియాక్షనరీ. బీకేర్‌ఫుల్.' 'అలాగే' అన్నాను వినయంగా. ఆర్గనైజేషన్ విషయాల్లో చెంద్రరావు ఏం చెప్పినా కాదనను.

ఇద్దరం మునిసిపల్ పబ్లిక్ లెట్రిన్ గోడని ఆనుకున్నిలబడి ఆబగా గబాగబా చెరి రెండు సిగరెట్లు కాల్చాం. రామ్మూర్తిగారు తన ఇంట్లో కాల్చనీయదేమోనని ముందుజాగ్రత్త.

మేం అరుగు మెట్లెక్కుతుంటే రామ్మూర్తిగారు ఇవతలికొచ్చి! రడ్డి రడ్డి, అబ్బాయీ పసుద్దరా, ఓసారిడా దాబ్బా. చెద్రరావు బదో అబ్బాయీ వచ్చారు. కుర్చీలు తేబ్బా.' అని గట్టిగా దిబ్బడ ముక్కుభాషలో అరిచి మెట్లమీద చదికల పడ్డారు. (పరాయిభాష మాతృభాష సాటి రాదు కదా. అంచేత ఆయన దిబ్బడ ముక్కుభాషని ఇకమీదట తెలుగులోకి అనువదిస్తున్నారు. పాఠకుల సౌలభ్యం కోసం.)

వసుంధర రెండు కుర్చీలు మోసుకొచ్చి అరుగుమీద వేసి 'దాద్నగారికి అరగళ్లకో జవబ్ పైబవుతుద్దీ. తర్వాగా అది గేయద్దీ పీ దౌట్బు' అని హెచ్చరించి వెళ్ళిపోయింది. చెంద్రరావు నన్ను రామ్మూర్తిగారికి పరిచయం చేశాడు.

'జ్యేష్ఠ! రెండక్షరాలు అంటే నీకు తెలుగులో రెండక్షరాలు చదవడం, రాయడం వచ్చునని తేలిపోయింది. తెలుగులో మొత్తం అక్షరాలెన్నిరా అబ్బీ' అన్నారాయన.

'ఇరవయ్యారండి' ఠక్కున చెప్పాను.

'ఇరవయ్యారా యేడా?'

'ఆరేనండి'. చెంద్రరావు నన్ను సమర్ధించాడు, కష్ట సమయంలో నన్నాదుకున్నందుకు వాడి వేపు కృతజ్ఞతగా చూశాను.

'నాకు ముక్కు దిబ్బడేసినప్పట్నించి చాలా అక్షరాలు పలకడం లేదు. అంచేత ఎన్నక్షరాలున్నాయో మరిచిపోయాను. అన్యథా భావించకండి. మీరిద్దరూ ఎమ్మే పరీక్ష యిచ్చిన వాళ్ళు. అంతేకాదు, సమాజాన్ని బాగు చేయదలుచుకున్న వాళ్ళు భాషా విప్లవకారులు.... మిమ్మల్ని తరసం ప్రెసిడెంటు సస్పెండ్ చేశాట్టగా. అమ్మాయి చెప్పింది....'

ఉద్రేకంగా జరిగినదంతా చెప్పాం.

'ఆ ఎర్రయ్య వచ్చి వియంతలా వున్నాడ్రా! ప్రజల భాష, వాడుక యాస అంటూ చిందులూ వాదాలూ సాగించడం తప్ప ప్రజలకి-ముప్పాతిక వంతు ప్రజలకి- అక్షరాలు కూడా రావనే బాధలేదు వీళ్ళకి. మూడు నాలుగేళ్ళకే కూలీనాలీ చేయవలసివచ్చి మూడురోజుల చదువుతో బడి మానేసిన పిల్లలు లక్షలు. తరువాత వాళ్ళు వయసులో పెద్దయినా చదువులో అయిదారేళ్ల పాపలే; పాపం పుణ్యం ప్రపంచ మార్గం తెలీని వారే; కష్టం, సౌఖ్యం తెలిసినా వాటి విలువలు తెలీని వాళ్ళే. వాళ్ళకి అక్షరజ్ఞానం కలిగించే ప్రయత్నం తరసం గాని, సోదర సంస్థలు త్తరసం, తత్తరసం, తతత్తరసం చేస్తే ఎంత బాగుంటుంది! నేనూ, మా అమ్మాయీ జాలరి పేటలో వయోజన విద్యా శిబిరం పెట్టాం నాలుగునెలలైంది.'

'పిల్లా పెద్దా నలభై యాభైమంది చేరారు. వేడి వేడి ఇసుకలో నీళ్ళుపోస్తే




ఎంత ఆత్రంగా పీల్చుకుంటుందో అంతే ఆత్రుత వాళ్ళకి! తిండీ గుడ్డాలాగే చదువు కూడా ప్రాథమిక అవసరం మనిషికి. ఈ సంగతి నాకు నా ముప్ఫై ఏళ్ళ సర్వీసులోనూ తెలియలేదన్రా. జాలరి పేటలో జనం ఇంకా గుణింతాలు కూడా పూర్తిగా రాకుండానే పుస్తకాలు చదివేస్తామని మారాం చేస్తుంటే నాకు గుండె మెలికలు తిరిగిపోయింది—'

చెంద్రరావు నా చెవి కొరికాడు 'బీ కేర్‌ఫుల్, రాజూ, ఈయన మాటలు నిజమే కావచ్చు కాని నమ్మకు. ఇది సంస్కరణ వాదం. హీ ఈజ్ ఎ రిఫార్మిస్ట్ పెటీ బూర్గోయిస్; అంటే రియాక్షనరీ; అంటే అభివృద్ధి నిరోధక్. ఇది పాలకవర్గం కుట్ర, బివేర్!'

రామ్మూర్తిగారు నా కొరకబడని చెవిలోకి అరుస్తున్నాడు -'అంచేత చెంద్రరావూ జేష్టరావూ మీరిద్దరూ ఆ జాలర్లకి విద్యాదానం చేసి పుణ్యం కట్టుకోండి ఒక్కొక్క విద్యావంతుడు ముగ్గురేసి మనుషులకి చదువు చెబితే ఏడాదిలో నిరక్షరాస్యత నశిస్తుంది పూర్తిగా. ఏమంటారు?'

చెంద్రరావు నా ఎడమ చెవిలో చెప్పాడు. 'ఏడికాల్లెంది అను'

నేను 'రామ్మూర్తిగారూ, ఏడికాల్లెంది' అనబోతుండగా ఆ పాతయింటి చిరుచీకట్లలోంని మెరుస్తున్న చిరునవ్వుల వెలుగులో నడుస్తున్న కల్పవృక్షంలా వసుంధర వచ్చింది. అందరికీ కాఫీ ఇచ్చింది.

చక్కనమ్మ చిక్కినా అందమే నన్నట్లు. రావిశాస్త్రి చేతిలో అలగా జనం మాటలుమధుకలశాలైనట్లు, ఆ అమ్మాయి జలుబు యాసతో చెప్పిన నాలుగు మాటలూ మంత్రాలై నన్ను కట్టేశాయి. 'దేదూ దాద్నా జాలరి వాళ్ళకి చదువు చెబుతుద్దాట్. మీరు కూడా బాతో రద్ది రోజూ' అని ఆమె అనడమేమిటి, నేను గంగిరెద్దులా తల ఆడించడమేమిటి, ఒక్కసారే జరిగిపోయాయి. విధిలేక చెంద్రరావు కూడా అంగీకరించాడు.

కాని వాడికి నా మీద ఒళ్ళు మండిపోతోంది. ఆ వేడికి నా చేతిలో కాఫీ చల్లారదల్చుకున్నదే. ప్లేటు మార్చేసి-మరిగి పోయింది.

రామ్మూర్తిగారికి జపం సైమవడంతో వేగంగా సెలవు తీసుకుని, ఇద్దరం చెంద్రరావు ఇంటికి వెళ్ళాం. దారి పొడుగునా వాడు నన్ను తిడుతూనే వున్నాడు. వాడు తిట్టు కవిత్వంలో ఇంతటి వాడని నేనెరగను.

మేం వాళ్ళింటికి సమీపించేసరికి లోపలేదో గోలగావుంది. గుమ్మంలోంచే చెంద్రరావు కొడుకు విష్ణుశేఖర్ (8సం) కూతురు అరుణ వేణి (6సం) ఇద్దరూ ఏడుస్తూ గోడకి మోహాలు ఆనించి నిలబడ్డం కనపండింది.

శ్రీమతి చెంద్రరావు (హై. సుం. నాం.) కోపంతో కంపిస్తూ కటువుగా ఇంగ్లీషులో తిడుతోంది. 'కవల చిల్డ్రెన్స్ కదా, కష్టపడి నైన్ నెలలూ మోసి కన్నాను కదా, జంట పందుల్లా నా పాలు పీల్చేసి ప్రాణాలు తోడేశారు కదా.... ఒక్కటంటే ఒకటి నా పోలికే వచ్చిందర్రా మీకు? అన్నీ పిగ్ లక్షణాలే. మీ ఫాదర్ పోలికే వచ్చింది మీకు....'

ఆయాసంతో ఆగి, ఇద్దర్నీ వీపుమీద కొట్టి, కొన్ని క్షణాలు పోయాక మళ్ళీ అందుకుంది. చెంద్రరావు గుమ్మంలోనే టక్కున ఆగిపోయి, 'చెల్లాయీ, హైసుంనాం'అని పిలవబోతున్న నానోరు నొక్కేసి, 'ష్! ఫైరింగ్ స్క్వాడ్ రెడీలో వుంది; నువ్వు నోరెత్తితే తుపాకీ నీవైపు తిరుగుతుంది. నోరు మూసుకుని విను' అని నన్ను హెచ్చరించాడు.

'ఒరే శేఖర్ వెధవా, శేఖర్ ఫూల్! అది ఆడ గర్ల్ కనుక ఏదో నోరు జారిందే అనుకో; మొగకుంకవి దాని మాటకే తాళ్ళం వేస్తావుట్రా? పెద్దయ్యాక ఎలా బతుకుతావురా? అరుణవేణీ నీ తెలివి యామైందే? ఆడపిల్లకి సిగ్గు, లజ్జ, వుండాలని తెలీదే!.... ....' బ్రహ్మపుత్ర వరదలా సాగిపోతోంది హై. సుం. నాం. వాక్ప్రవాహం.

చెంద్రరావు ముసిముసిగా నవ్వుతూ 'ఇంగ్లీషు దంచేస్తోంది చూశావురా. పెళ్ళయ్యే నాటికి వెరీ ఆర్డినరీ కంట్రీ గర్ల్; దెయ్యాలతో ఆటలాడుతూ వుండేది; ఇదంతా మన ఇన్‌ఫ్లూయెన్సే!' అన్నాడు గర్వంగా.

హై. సుం. నాం. పెళ్ళయ్యాక ఆధునిక భావాలను అలవర్చుకుని పిల్లలకి ఆ పద్ధతిలోనే శిక్షణ ఇవ్వడం మొదలెట్టింది వాళ్ళతో ఇంగ్లీషులోనే మాట్లాడం మొదలెట్టింది. అంటే వాళ్ళ 'మాతృభాష' ఇంగ్లీషన్నమాట. కాని సంఘం గుడ్డిది, మూఢ నమ్మకాల పుట్ట, కదా. ఆ ప్రభావం అంత తేలిగ్గా పోదుగా. అంచేత అరుణవేణి, విష్ణుశేఖరూ తెలుగు మాట్లాడేస్తూ వుండేవారు. అది ఆ మాతృహృదయానికి రంపపు కోతలా వుండేది.

ఇష్టం లేకపోయినా పిల్లల భవిష్యత్తు కోసం హై. సుం. నాం. వాళ్ళని దండించవలసివచ్చేది. ఇరుగు పొరుగు పిల్లలతో




వాళ్ల వీళ్ళతో ఇంగ్లీషు మాత్రమే మాట్లాడాలని దెబ్బలాడేది; తన పిల్లలను వాళ్ళకు దూరంగా ఉంచేది. వాళ్ల సాయంత్రం. అయ్యేసరికి ఏడుస్తూ వుండేవారు; నిద్దట్లో ఇంగ్లీషులో పీడకలలు కని కంగారుగా అరిచేవారు; తరచు ఉలికి పడేవారు. హై. సుం నాం. తల్లి ప్రాణం ఇవన్నీ చూసి తల్లడిల్లిపోయేది. పిల్లలిద్దరికీ రోజూ దిష్టి తీసేది. శివాలయం వెనకవున్న హుస్సేన్ సాయిబు దగ్గర తాయెత్తులూ, మంత్రించిన తాళ్ళూ కట్టించేది. వాళ్ల గ్రామదేవతకి కోళ్ళూ, ఓ సారి గొర్రెపోతూ బలి యిప్పించింది.

అయినా పిల్లలిద్దరికీ ఇంకా కొన్ని బలహీనతలు మిగిలేపోయాయి.

ఉదాహరణ ఈ రోజు జరిగిన సంఘటనే. పక్కింటివాళ్ళ పాపాయి (18 సం॥ ఏడవ తరగతి) వీళ్ళని పిలిచి, తగుదునమ్మా అని తన వచ్చీరాని ఇంగ్లీషులో ఏవో ప్రశ్నలేసింది. వీళ్లు బుద్ధిలేక తెలుగులో జవాబులిచ్చారు.

అదంతా గమనిస్తున్న హైం. సుం. నాం. కి తల కొట్టేసినట్లయింది. కోపాన్ని దిగమింగి తనుకూడా అటువెళ్లి పిల్లలను సౌమ్యంగానే హెచ్చరించింది- తెలుగు మాట్లాడవద్దని. వాళ్లు ఉలిక్కిపడి తేరుకుని ఉద్రేకంగా ఇంగ్లీషులో పరపరా ఏదో వాగేశారు. అరుణవేణి ముద్దులొలికే ముద్దుమాటల్తో 'మా పిన్ని చాలా మంచిది; రోజూ షేవ్ చేసుకుంటుంది' అని అర్థం వచ్చే ఇంగ్లీషు వాక్యాన్ని ధీమాగ చెప్పి తల్లి మెప్పుకోసం ఆశగా చూసింది. పక్కింటి పాపాయి ముద్దు పిల్లే కాని ఇక్కడ జోక్‌ని గ్రహించలేనంత మొద్దు కాదు. అంచేత మురిపెంగా మొహంపెట్టి 'నిజంగానా! విష్ణూ, చెల్లాయి చెప్పేది నిజమేనా,' అనడిగింది. దానికి వాడు 'అవును. మా పిన్ని చాలా మంచిది. రోజూ షేవ్ చేసుకుంటుంది' అని ఇంగ్లీషులోనే ఠక్కున చెప్పేశాడు.

నిజానికి ఆ పిల్లలకి అసలు పిన్ని లేనే లేదు. కాని జోక్ జోకే! విరగబడి నవ్వుతూ, ఆ జోక్‌ని అందరికీ పంచుకోవాలనే సదుద్దేశంతో ఇంటికి పరుగెత్తింది పాపాయి. సిగ్గుతో, అవమానంతో హై. సుం. నాం. కొయ్యబారిపోయింది.

ఇది జరిగి గంట గడిచింది. అంతసేపూ పిల్లలిద్దర్నీ తిడుతూ చితకబాదుతూ కష్టపడుతోంది హై. సుం. నాం.

చెంద్రరావు నా చెవిలో 'హై. సుం. నాం. లాంటి భార్య మనిషి కొక్కర్తె చొప్పున వుంటే చాలోయ్. ఇండియా అమెరికా అంత గొప్పదయి పోతుంది. ఇంగ్లీషువాళ్లు మనల్ని రూల్ చేశారు కనుక మనకీ మాత్రం ఇంగ్లీషైనా వచ్చింది. గ్రాంథికభాషావాదుల్ని నమ్మి దేశం చెడిపోయిందికాని లేకపోతేనా....' అంటుంటే నేను వినేస్థితిలోంచి దాటిపోడం జరిగింది. కొంచెం సేపట్నుంచి నిలబడే కునికిపాట్లు పడుతున్న పిల్లలిద్దరూ అలాగే నిద్రపోడం మొదలెట్టారు. ఏదో జైల్లో ఖైదీల కష్టాల గురించి ఎవరో రాసిన కథ గుర్తొచ్చింది.

నేను కంగారుగా 'వెళ్లొస్తా బ్రదర్ రేపట్నుంచి మనం జాలరిపేటకి వెళ్లాలి సాయంకాలం. నేను వస్తా, ఇద్దరం కలిసి అక్కడికి వెళ్దాం' అని వీధిలోకి వచ్చేశాను. రోజూ భోంచేసే భూకైలాస్ హోటల్ ముందునించి సాగిపోతుండగా నాయర్ పిలిచాడు 'పంతులుగారో, వెళ్ళిపోతున్నారే. సాపాటు సమయం కాలేదా' అని. 'ఆకల్లేదు' అని నసిగి వెళ్లిపోయాను. ఆ రాత్రి కలల్లో, నిలబడి నిద్రపోయే చెంద్రరావులు వేలాది కనిపించారు.

* * *

ఒక వెల్ల తర్వాత-నేను, చెంద్రరావు సాయంత్రం ఐదున్నరకి జాలరిపేటవైపు నడుస్తున్నాం. చాలా ఉషారుగా వున్నాడు చెంద్రరావు- చిటికెలు వేస్తూ సినీమా పాటలు పాడుతున్నాడు.

వాలుగైదు రోజులుగా అదే వరస. కారణం! చెప్తావినండి: మొదట్లో మేం జాలరిపేటలో చెట్టుకింద క్లాసులకి వెళ్లే నాటికి పరిస్థితి చాలా అభివృద్ధి నిరోధకంగా వుండి. రామ్మూర్తిగారు ఆ అమాయకులకి సంస్కృత శ్లోకాలు, చాంతాడంత ప్రార్థన, వేమన, సుమతీ శతకాల్లో పద్యాలు కంఠతాపట్టించేశారు.

ఆ గ్రాంథికభాషా విలయ తాండవం నాకూ నచ్చలేదు. చెంద్రరావుకి మరీ అసహ్యంగా కనపడింది.

'ఇదంతా పండితులు పాలక వర్గాల తరఫున చేసిన కుట్ర. దీని వెనకాల వర్గ దోపిడీ వుంది. రామ్మూర్తిగారు చెప్పింది వినకండి' అని మేం చిలక్కి చెప్పినట్లు చెప్తే వాళ్లు తేలిగ్గా నవ్వేశారు. 'పద్యాలు చదివితే మజాగా వుంటదండి. మా కు పద్యాలే యిట్టమండి' అన్నారు వాళ్లు పైగా జరగబోయే అమ్మవారి సంబరంలో 'రామాంజనేయ యుద్ధం' (ముచ్చటైన మూడువందల పద్యాలతో కూడిన నాటకం.) వేస్తామని సరదాపడ్డారు.

కాని వాళ్ల అక్షరాలు దిద్దడం, ఎక్కాలు దిద్దడం మొదలైనవి చాలా శ్రద్ధగా చేసేవారు. ఏవో పెద్ద కారణం వుంటే తప్ప క్లాసుకి ఎవరూ మానేవారు కాదు.

ఇది గమనించి నేను కొంచెం శాంతిం చాను. నువ్వు రాజీపడిపోతున్నావురా ఇదే అవకాశవాదం అంటే వసుంధర అందం నిన్ను మాయ చేస్తోంది. బీ కేర్ ఫుల్' అన్నాడోసారి చెంద్రరావు.

వసుంధర అందంగా వుంటుంది. వయోజన విద్య అంతకంటే అందంగా వుంటుంది. పుట్టుకతో కళ్లులేని మనిషికి ఏ శివారెడ్డిగారో, అగర్వాల్‌గారో ఆపరేషన్‌చేసి మొదటిసారి దృష్టిని తెప్పించి నట్లుంటుందిరా పాతికేళ్ళు దాటిన వాడికి అక్షరాలు నేర్పడం. ఒరేయ్ నువ్వు లక్ష చెప్పు. ఈ విద్యావిప్లవం వెలుగుముందు మన సిద్ధాంతాలు చెత్తరా' అనేశాను సాహసించి.

అపుడు చెంద్రరావుని చూస్తే నాకు జాలేసింది; నవ్వూ వచ్చింది. నోరుతెరిచి మాటరాక అలాగే వుండిపోయాడు. ఆ తర్వాత తేరుకుని నన్ను రోజున్నర తిట్టాడు.

ఆ తర్వాత కొన్ని రోజులకి, నేను సాయంతంవాడింటికివెళ్ళగానేచెంద్రరావు 'బగమంతుడూ యిగ్గరాలూ, బుగతలూ సాములోల్లూయిదంతాగొప్పోల్ల పన్నాగం బాబూ, వాలోచిత్తే నీ బుద్దికే తెలుసుద్ది- ఈ లోకం డబ్బున్న మారాజుల్దని. ఆ రోజులు పోనాయనీ ఇది పెజల రాజ్జెమనీ సదూకున్న బాబులు బెమపడతన్నారు, అది నాకేం నమ్మకం నేదు చాలువాలూ సెమ్కీకొట్లూ, యెండి కడియాలూ, కుండలాలూ, యేసుకోటంనేదని గొప్పోల్లు గొప్పోల్లు కాదనుకునేరు: ఆల్లు పేదోల్లకి బువ్వా యిల్లూ బతుకుతెరువు సూపిత్తారని బెమపడ్డారు. అదంతా మాయ నాటకం బాబూ....' అంటూ నాకు ఎదురొచ్చాడు.

నేను విభ్రాంతపోయాను. నిన్నటిదాకా బాగానే వున్నాడే! ఇరవై గంటల్లో ఏ మొచ్చిందని వీడికిలా మతిపోయింది?

కంగారుగా వంటింట్లోకి పరిగెత్తాను వాణ్ణి పక్కకి తోసేసి. హై. సుం. నాం. 'క్వే సరా సరా.. వాటెవర్ విల్ బీ విల్ బీ—' అని సన్నగా పాడుకుంటూ అన్నం వారుస్తోంది. 'చెల్లాయ్!' అని అరిచాను. హై.సుం.నాం. చిరునవ్వుతో 'తొందరపడకండి మహానుభావా. ఈ తొందరంతా కాఫీ ఇవ్వలేదనేగా. ఇది కాగానే ఇస్తాను' అంది ఇంగ్లీషులో. దాంతో నాకూ్కడా మతి పోతుందనిపించింది. చెంద్రరావు ఇలా అయిపోయాడని- అతని భార్యకదా హై.సుం.నాం. కనీసం కన్నీళ్లయినా విడవటం లేదేం?

ఇంతలో వాడి కృతక యాసతో నా చెవులు చిల్లులు పొడుస్తూ చెంద్రరావే వచ్చాడు. హై.సుం.నాం. చెంప దెబ్బ తిన్నట్లుఅదిరిపడింది. చేతనైతే తెలుగు, అదికష్టమైతే ఇంగ్లీషు, మాట్లాడమనిభర్తను తెలుగులోనే హెచ్చరించింది. నిజమే మరి. మరీ కష్టాల్లో బాధల్లో ...ప్పుడు షున్నుష్షులు ఎం... ...యినా ...షే మా... ... భమిడిపాటి కామేశ్వరరావుగా... ...రు కదా— ఎవర్నే... న... ...కుడుతుంటే వాళ్ళు మదరోయ్!... ...య్!' అని ఏడవరుట; 'అమ్మో... ...య్!' అనే ఏడుస్తారుట. ... ... ఇక్కడా వర్తించింది చె... ... హై.సుం. నాం.కి కొరడా ... ... మాట! భర్త లె...

చెంద్రరావ... ... ...దగి పోయాడు. '... ... వసుంధర ఊరికెళ్ళారో... ... ...ట క్లాసులు నెల్లాళ్ళపా... ... ...తీసుకోవాలి. గోల్డెళ్ళా... ... ... అంటూ చిటికె వేశాడు.

అర్థం కావటంలేదన్నా...



'సీది మట్టిబుర్రేలే. కాని నేను చెప్పి నట్లు నడిస్తే—'

'నిజమేలే, నాది మట్టిబుర్ర కాకపోతే నీ స్నేహం ఎందుకు చేస్తాను.'

'కోప్పడకు. ఇది విప్లవ శకం. విప్లవ శక్తుల్లో ఐక్యత కావాల్సింది ఇప్పుడే. రామ్మూర్తిగారు జాలరిపేటలో గ్రాంథిక భాష నేర్పేవాడు కదా. మనం ఇప్పుడు ఆ విషానికి విరుగుడు చెయ్యాలి....'

తన స్ట్రాటజీ వివరించాడు: 1) క్లాసులో ప్రార్థన, శ్లోకాలు, పద్యాలు మానిపించాలి. 2. మేమిద్దరం అక్కడి జనంతో యాసలోనే మాట్లాడాల....

మేం ఈ కొత్త కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టి నాలుగైదు రోజులైంది. అందుకేనన్నమాట చెంద్రరావు ఉషారూ పాటలూ!

* * *

రోజూ మేం అక్కడి కెళ్ళేసరికి పాఠాల కోసం వచ్చిన పిల్లా, పెద్దా ఆడా మగాతో చిలకలు వాలిన చెట్టు గుర్తొచ్చేలా వుండేది ఆ రావి చెట్టుకింద. కాని ఈ రోజు ఒకళ్ళు కూడా లేరక్కడ.

'సంబరమో తిరునాళ్ళో అని పోయుంటారందరూ. మూఢ నమ్మకాలు కదా' అన్నాడు చెంద్రరావు.

'అలాంటిదేమైనా వుంటే మనకిచెప్పే వాళ్ళు కదా' అన్నాను.

'మరిచిపోయారేమో!'

ఇద్దరం రావి చెట్టుకింద నిలుచుని





జేజేలు జేజేలు మా చిన్నిశ్రోతులకు - చిమన్నీ

సిగరెట్లు కాల్చాం.

కొంచెం దూరాన వున్న పాకల్లో కూడా ఎక్కడా జనం కనపడలేదు' అలాంటి దృశ్యాలు వార్ పిక్చర్స్‌లోనూ' న్యూవేవ్ బెంగాలీ సినిమాల్లోనూ కనిపిస్తాయి.నా మనస్సేదో కీడు శంకించింది. 'సముద్రం మీద కెళ్ళిన చేపల పడవలు మునిగిపోవడమో, దారి తప్పిపోవడమో జరగలేదు కదా!' అని.

అంచేత చెంద్రరావుని రమ్మనికూడా అనకుండా ఆ పాకల మధ్యకి నడిచాను. వాడూ వెనకాల వచ్చాడు.

ఓ యింటిముందర పడుకున్న కుక్క మమ్మల్ని చూసి కయ్యిమంది. కరుస్తుందనే భయంతో ఎదురింటి తడిక తలుపు తోసుకుని లోపలికి పరుగెత్తాం ఇద్దరమూ.

ధనికులు ఎంత దబ్బిచ్చినా దొరకనిదీ, పేదల ఇళ్ళలో పుష్కలంగా వుండేదీ ఒకటుంది. అదే చీకటి. అక్షరాలు రాని వాళ్ళ బుర్రల్లో ఉండే చీకటి కూడా అలాంటిదే. రెండు చీకట్లూ అనవసరమే; అంటే సామాజిక లోపమే- సహజం మాత్రం కాదు.

ఆ చీకటి నన్నొక కంబళిలా కమ్ముకుంది. ఆముదంలో ఈదుతూ అలిసిపోయి మునిగిపోయినట్లుంది. దిగులు నెత్తెక్కి కూర్చుని ఎడం కాలితో గుండెల మీద తన్నింది.

ఆ చీకటికి అలవాటుపడిపోడమూ సాధ్యమే- పేదలు కుళ్ళు కాలవ కంపుకీ ధనికుల డబ్బుకీ, మధ్యతరగతి వాళ్ళ సోమరితనానికీ అలవాటుపడినట్లు! అలవాటుపడ్డాక చీకటే వెలుగులా కనిపిస్తుంది; స్మగ్లర్‌కి విదేశభక్తి దేశభక్తిగా అనినట్లు.

కొద్ది నిమిషాలు గడిచాయి.

అంతలో కెవ్వుమన్నాడు చెంద్రరావు. చీకట్లోనే గంతులేయసాగాడు.

'ఏమిట్రా' అన్నాను వాడి చెయ్యి పట్టుకుని ఆపుతూ.

'దెయ్యం, దెయ్యం..., అదిగో ఆ మూల. ఆ మెరుపు చూశావా ఒకటి కాదు రెండు. కొరివి దెయ్యాలు....' అన్నాడు వణుకుతున్న కంఠంతో.

నేను ఆంజనేయుణ్ని మనస్సులో స్మరిస్తూ జేబులోంచి రహస్యంగా (దెయ్యం చూడకుండా) అగ్గిపెట్టె తీసి ఓ పుల్ల వెలిగించాను.

అంతే! దెయ్యం మాయమైంది. దాని స్థానంలో ఒక అయిదేళ్ళ పిల్లవాడు కనిపించాడు. బెదురుగా ఇకిలిస్తున్నాడు.

'నువ్వు— మనిషివే' అన్నాడు చెంద్రరావు.

నిలబెట్టిన మంచం చాటున దాక్కొని వున్న రాములు, అతని భార్య సింహాచలం, కూతురు ధనలక్ష్మి కూడా మాకు కనపడ్డారు.

'ఇలా దాక్కున్నారెందుకు? క్లాసు మానేసి. రండి, క్లాసుకి వెళ్దాం' అంటూ చెంద్రరావూ, నేనూ బయటకు వచ్చాం. వాళ్ళు వచ్చారు

'మేం రామండి' అన్నాడు రాములు.

'ఎందుకు రారు. నేర్చుకున్న చదువు ఎక్కువైపోయిందనా! నీకు ఇంకా నీ పేరు రాసుకోడం కూడా రాలేదు!' అయినా రామండి'.

'తండ్రీ రాములయ్యా, తల్లే సిమ్మాచలం! సదువంటే యేటి అది మూడో కన్ను నాటిది, యిద్య లేనివోడొ యింత పసువు అన్నాడు యేమన్న....' చెంద్రరావు యాస గుర్తుతెచ్చుకుని అందుకున్నాడు.

'అందుకే.... అందుకే బాబూ వీళ్ళు మీ దగ్గర చదువుకోమనేది. మీకే తెలుగు రాదు కదా మాకేం నేర్పుతారు అన్నారందరూ. నిన్నరాత్రి మీటింగ్ పెట్టారు కదా'.... కాశీరత్నం ఓ చెవికి పిచిక పిల్లంత ట్రాన్సిస్టర్ రేడియో ఆనించు

కుని వింటూ మాకు వివరించింది. చాలా ఇళ్ళ వాళ్ళు కూడా ఆ 'అండర్ గ్రౌండ్ జీవితాని'కి స్వస్తి చెప్పి గుడిసెల్లోంచి ఇవతలికి వచ్చి మా చుట్టూ మూగారు.

కాశీరత్నం మా రొయ్యల ఫ్యాక్టరీలో స్వీపర్. చాలా తెలివైంది. మా రెండు నెల్ల బోధనతోనే పుస్తకం పట్టేసింది.

'బాబూ మీరు మాకు అక్షరాలు నేర్పారు. సినిమాలు, రేడియోలు మాకు మాట్లాడ్డం నేర్పేస్తున్నాయి. ఇంటింటికీ రేడియో వుంది బాబూ. దేవుడి దయవల్ల ఏభై కీ వందకీ కూడా దొరుకుతున్నాయి. రేడియో రోజూ వింటుంటే పుస్తకాల్లో రాసే మాటలు, మీలాటి చదువుకున్న బాబులు మాట్లాడే మాటలు మాకూ చేతనవుతున్నాయి. మా కవి కావాలి, అంతే గాని 'నాను', 'దరమం', 'యిగ్రహం' అంటూ పల్లెటూళ్ళలో పాతకాలపు వాళ్ళు—మామ్మలు, అమ్మమ్మలూ మాట్లాడే మాటలు ఎందుకు బాబూ. అవి పాఠం పుస్తకాల్లో వుండవు. అవి పట్టుక్కూర్చుంటే మేం పరీక్షలకి కట్టలేం. మేం బాగుపడ్డం ఇష్టం లేకపోతే తప్ప మీరిలా కాకిరి బీకిరిగా మాట్లాడరని మా వాళ్ళు కొందరనేశారు బాబూ—'

కాశీరత్నం మాటలు వింటుంటే ఒక్కొక్క మాట ఓ లెంపకాయలా తగిలింది మాకు. మా మొహాలు మాడిపోయాయి. ఇద్దరం తల వంచుకుని బయటకు నడిచాం.

అక్కడి జనం మమ్మల్ని ఉండమని అడగలేదు.

నిశ్శబ్దంగా రెండు ఫర్లాంగులు నడిచాక చెంద్రరావు మాట్లాడాడు. 'ఎంత పొరపాటు చేశాంరా రాజూ. వాళ్ళయాస కదా. మనం కూడా అలాగే మాట్లాడితే వాళ్ళు సంతోషిస్తారనుకున్నా గాని ఇలా అపార్థం చేసుకుంటారనుకోలేదు. నేను పీకంటే చవటనిరా....' అని జుట్టు పీక్కున్నాడు.

'వర్రీ అవకురా. ఇంద' అని సిగరెట్ ఇచ్చాను,

ఇద్దరం కల్వర్ట్ మీద కూర్చుని కాల్చాం.

కొన్ని నిమిషాలు గడిచాయి. కాశీరత్నం బజారుపని మీద వెళ్తున్నది. మమ్మల్ని చూసి ఆగింది. నవ్వుతూ వచ్చి 'చెంద్రరావు బాబూ ఎందుకలా అందర్నీ ఆటపట్టించావు కాకిరి బీకిరిగా మాట్లాడి—' అంది.

చెంద్రరావుకి ఉక్రోషం వచ్చింది. 'వాడుక భాషా ఉద్యమం ఇది మా సొంత ఐడియా కాదు. వెస్టెడ్ ఇంటరెస్ట్ అసలూ కాదు....' అంటూ ఐదు నిమిషాలు ఏకబిగిన మాట్లాడాడు.

కాశీరత్నం నవ్వుతో విని 'బాబూ ఈ కోతలు ఇంకెక్కడేనా చెప్పుకో. ఇంట్లో నువ్వు, నీ పెళ్లాం, నీ ఇద్దరి పిల్లలూ మాట్లాడేది ఇంగ్లీషని అందరికీ తెలుసు. ఇంగ్లీషు దొరల భాష కనక అది నీకు నచ్చుతుంది. వాడుక భాషంటే అదే కదా బాబూ' అని రేడియో వాల్యూం హెచ్చించి వింటూ చకచకా నడిచి వెళ్ళిపోయింది. ●


